12 వ తేదీన జరగుతున్న ఆదివాసి జె ఏ సి బంద్ కి సంపూర్ణ మద్దతు: ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ | 1

నారద వర్తమాన సమాచారం

12 వ తేదీన జరగుతున్న ఆదివాసి జె ఏ సి బంద్ కి సంపూర్ణ మద్దతు: ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్

ఈ రోజు కోతుల గుట్ట వద్ద ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి కరక అర్జున్ అధ్వర్యంలో జరిగిన సమావేశం జరిగింది
ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ సభాపతి శ్రీ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఈనెల 12వ తారీఖున రాష్ట్రవ్యాప్త మన్యం బందు పిలుపు ఇచ్చిన నేపధ్యంలో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగరావు పేర్కొన్నారు ఈ కార్యక్రమం విజయవంతం చేయడం లో ఏజెన్సీ లో ఉన్న ప్రతి ఒక్క ఆదివాసి నాయకులు, ఆదివాసి ఉద్యోగులు, నిరుద్యోగులు, ఆదివాసి ప్రజానీకం, ఆదివాసి రాజకీయ నాయకులు బాధ్యతా యుతంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా అందరు సహకరించి మన ఐక్యతను చాటాలని కోరారు
ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ సహయ కార్యదర్శి బి. శశికళ, మడకం సతీష్, తెల్లం నాగేష్, తాటి అఖిల్ తదితరులు పాల్గొన్నారు